| **Date:** 17.04.2023 | **Publication:** Andhra Prabha |
|---|---|
| **Page no: 7** | Edition: Hyderabad |
| **Headline : Insurance for home safety** | |

# గృహ రక్షణకు బీమా

Bajaj Allianz
Bajaj Allianz General Insurance

గృహ బీమా అంటే ఏమిటి? ప్రకృతి వైపరీత్యాలు, దొంగతనాలు, అగ్ని ప్రమాదాలు వంటి ఊహించని సంఘటనల నుండి ఇంటిని భద్రంగా ఉంచుకోవడంలో గృహ బీమా సహాయపడుతుంది. ఇది తరచుగా నిర్మాణాలకు ఆచ్ఛాదన -ప్రాథమిక గృహ బీమా పాలసీ, మీ ఇంటి నిర్మాణాన్ని మానవ కల్పిత, భూకంపాలు, వరదలు, ఉరుములు మెరుపులు, అగ్ని ప్రమాదాల వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి మీ ఇంటికి రక్షణ కల్పిస్తుంది. ఇంటిలోని సాధన సామాగ్రికి ఆచ్ఛాదన -బీమా ప్లానుపై ఆధారపడి, ఇంటిలో ఉన్న వస్తువులకు కూడా పాలసీ రక్షణ కల్పిస్తుంది. వీటిలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలైన ఫ్రిడ్జ్, టీవి, ఏసి, రిఫ్రిజిరేటర్లు వంటివి ఉన్నాయి. మోసుకుపోగల సాధనాలుగా ఉన్న ఫర్నిచరు, ఇతర వస్తువులు ఇందులో ఉంటాయి. నగలు, కళా ఖండాలు, అపారమైన విలువ కల వస్తువులు లాంటి విలువైన వస్తువులకు కూడా విడిగా పాలసీ చేసుకోవచ్చు. ప్రాథమిక ఆచ్ఛాదన కాకుండా, బీమా కంపెనీలు పలు ఏడ్-ఆన్స్ కూడా ఆఫర్ చేస్తాయి, ఇవి ఆచ్ఛాదనను ఎక్కువ చేసుకోవడానికి వీలు కలిగిస్తాయి.

## పబ్లిక్ లయబిలిటీకి రక్షణ

మీ ఇంటి వద్ద ప్రమాదం కారణంగా మూడవ వ్యక్తి గాయపడినా, మూడవ వ్యక్తి సంపత్తికి హాని కలిగితే, బహుశ తలెత్తే తృతీయ పక్ష లయబిలిటీకి ఏడ్-ఆన్ ఆచ్ఛాదన కల్పిస్తుంది. ఒక వ్యక్తి తన ఇంటిని రెన్నోవేట్ చేసుకుంటున్నా సమయంలో పొరుగున్న వారి ఇంటికి ఏదైనా నష్టం జరిగితే అలాంటి వారికి లయబిలిటీ రక్షణ లభిస్తుంది. యాడ్ ఆన్ ఉంటే ఈ విధమైన రక్షణ లభిస్తుంది.

## ప్రత్యామ్నాయ నివాసానికి పరిహారం

ప్రకృతి విపత్తు కారణంగా పాలసీదారుడి ఇల్లు నివాసయోగ్యం కాకపోతే, దీని కారణంగా వేరే ఇంటికి మారవలసివస్తే, రవాణా, ప్యాకింగ్ ఖర్చుకు ఆచ్ఛాదన లభిస్తుంది. అనూహ్యమైన సంఘటన కారణంగా మీ ఇంట్లో అద్దెకు ఉన్న వారు ఖాళీ చేయవలసి వస్తే, నష్టపోయిన అద్దెను ఏడ్-ఆన్ పరిహారం చెల్లిస్తుంది. మీ ఇంటి తాళం చెవులు దొంగిలించబడినట్లయితే, తాళం చెవులు బాగుచేసే వారికి ఇచ్చిన ఖర్చులకు మీకు పరిహారం లభిస్తుంది. పాలసీదారుడి కుక్క కుటుంబంలో భాగం అయితే, మీ పెంపుడు మిత్రునికి ఏదైనా హాని జరిగితే, ఏడ్-ఆన్ దానికి ఆచ్ఛాదన కల్పిస్తుంది. ఉగ్రవాద దాడి కారణంగా కలిగే నష్టాలు వేటికైనా ఈ ఏడ్ఆన్ మీకు రక్షణ కల్పిస్తుంది. ఈ ఏడ్ఆన్స్‌తో పాటు వాలెట్ నష్టపోతే ఆచ్ఛాదన, ఏటిఎమ్ నుంచి మీకు తెలియకుండానే మనీ డ్రా చేస్తే దానికి కవర్ ఉంటుంది. ఉద్యోగ పరిహార కవర్ మొదలయిన వాటికి కూడా కొద్ది మంది బీమా చేసేవారు ఆచ్ఛాదనను కల్పిస్తున్నారు. నామమాత్రపు ప్రీమియముతో మీ నిర్దిష్టమైన అవసరానికి తగ్గట్టుగా ఏడ్-ఆన్లను పాలసీదారుడు ఎంచుకోవచ్చని బజాజ్ అలియన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ ఆదిత్య శర్మ సూచించారు. ఇంటి యజమానులు గృహ బీమా పాలసీని కొనుగోలు చేయవచ్చు. మీరు ఇంటిని అద్దెకు తీసుకుంటే, మీ వస్తువులకు ఆచ్ఛాదన కల్పించడానికి గృహ బీమాను తీసుకోవచ్చు. ఆస్తిని సొంతగా కలిగి ఉన్న సంస్థ కూడా గృహ బీమా కవరేజ ని తీసుకోవచ్చును.

## గృహ బీమా పాలసీ ప్రధానమైన అంశాలు

ప్రస్తుతం అనేక సంస్థలు గృహ బీమా పాలసీలను అందిస్తున్నాయి. మీ అవసరాన్ని బట్టి, ఉత్తమైన ప్లాన్‌ను ఎంపిక చేసుకోవచ్చు. సరైన ఏడ్-ఆన్స్‌తో రక్షణను మీరు ఎల్లప్పుడూ ఇంకాస్త అధికంగా చేసుకోవచ్చు. బీమా చేసేవారు అందిస్తున్న కవరేజీపై స్పష్టత వచ్చేందుకు పాలసీ నియమనిబంధనలను జాగ్రత్తగా చదవాలి. క్లెయిములను సత్వరం, సున్నితంగా పరిష్కరిస్తారని పేరు ఉన్న బీమా కంపెనీలను ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. జరగరానిది జరిగితే చికాకులు లేకుండా క్లెయిమును పరిష్కరించే అనుభవాన్ని మీరు అందుకుంటారు. గృహ బీమా యొక్క పలు అంశాలను అర్థం చేసుకోవడంలో పైన తెలిపిన అంశాలు ఉపయోగపడతాయని బజాజ్ అలియన్జ్ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్, రిటైల్ సేల్స్ ఆదిత్య శర్మ తెలిపారు.